# విద్యారంగంపై ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ

- విద్యాసంస్థల బంద్ విజయవంతం
- పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మాడావి గణేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్



**ఉద్యమకెరటం, ఆదిలాబాద్:** విద్యారంగ సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మాడావి గణేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా శాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు తరగతులను బహిష్కరించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగాలపై సవతి తల్లి ప్రేమను కనబర్చుతూ విద్యార్థులను మోసం చేస్తుందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో విద్యా శాఖకు మంత్రి లేకపోకడంతో విద్యారంగం కుంటుపడిందన్నారు. ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవివేకమని వారు ఆరోపించారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఏఈఓ, డీఈఓ తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపులేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేవారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రూ. 8వేల కోట్ల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధన రుసుములను విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్ని కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గెడం కేశవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోట్నాక్ సక్కు, సలాం వరుణ్, సిడం సాయి కుమార్, కుమారం అశోక్, ఏఐఎస్‌బీ నాయకులు జవారే రాహుల్, ఎఐఎఫ్డిఎస్ కుంటాల నవీన్, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



**ఉద్యమ కెరటం, గుడిహత్నూర్:** కార్యకర్తలు సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు దిశగా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ అన్నారు. గుడిహత్నూర్ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోయే రాష్ట్ర ఎన్నికలకు పునాదులని పేర్కొన్నారు. రోజురోజుకు తెలంగాణలో బీజేపీ బలపడడం సంతోషంగా ఉందన్నారు. కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ పార్లమెంట్ కోకన్వీనర్ మయూర్ చంద్ర, గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు శివ, గణేష్, కుమార్, శైలేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో హామీలు నెరవేర్చాలి




**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేయూత బీడి, గీత, నేత కార్మికులు పింఛన్‌తో పాటు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళల పింఛన్ పెంచాలని కోరుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు 13న నిర్వహించ తలపెట్టిన చేయూత పెన్షన్‌దారుల మహాగర్జనకు ప్రతిఒక్కరు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహా గర్జన నిర్వహించే లోపు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిపేస్టోలో పెట్టిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ భవిష్యత్‌లో నిర్ణయించే కార్యాచరణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌రాజ్, గజ్జల శంకర్ మాదిగ, రాష్ట్ర నాయకులు గోనే అడెల్లు, కనక కిషన్, షేఖ్ మొహినోద్దీన్, సింగరపు లస్మన్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్ఈఓ పవర్ రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని కొరటికల్(బి) గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. నివాస ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. లేనిపక్షంలో దోమలు వృద్ధిచెంది మలేరియా, చికన్‌గున్యా, డెంగ్యూ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ అడిగాం సంతోష్, సిబ్బంది భీంరాజ్, నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, సమకి బాయి, గంగామణి, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అత్యధిక ఎంపీటీసీలు, జెడ్పీటీసీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను విరివిగా ప్రచారం చేయాలని, అందరూ కలిసి కట్టుగా ఉండి పార్టీని విజయతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు గడ్డం భీంరెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు గట్టు నారాయణ, కిషన్ మోర్చ మండల అధ్యక్షులు వేంకటేష్, మాజీ ఎంపీటీసీలు కృష్ణ, దవ రాజు, మాజీ సర్పంచ్ కోట్నక్ కోటేష్, పరుశురాం జాదవ్, సినీయర్ నాయకులు అడెపు నరేందర్, మహేందర్ రెడ్డి, సురేష్, డోకుర్ భోజన్న, రమణ, భీంరావ్, వినోద్, స్వామి, సాయి, రంజీత్, సంతోష్, రాజేశ్వర్, ఉత్తమ్ సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



**ఉద్యమ కెరటం, జైనూర్ (లింగాపూర్):** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 8వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంటను వెంటనే విడుదల చేయాలని లింగాపూర్ మండల విద్యార్థి సంఘం నాయకుడు జాటోత్ రాహుల్ అన్నారు. రాష్ట్ర విద్యార్థి సంఘాల పిలుపు మేరకు బుధవారం లింగాపూర్ మండలంలో సంపూర్ణ విద్యా సంస్థల బంద్ కు సంపూర్ణ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా, విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. విద్యార్థులకు రావాల్సిన రూ. 8 వేల కోట్ల పెండింగ్బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, యాజమాన్యాలు ఇబ్బందులకు గురవుతునానరని పేర్కొన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా బలవంతంగా ఫీజులను వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా పెండింగ్బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాథోడ్ గోపాల్, రాథోడ్ లఖన్, జాధవ్ మారుతి, జాధవ్ అజేష్, జాధవ్ రంజీత్, రాథోడ్ ధరమ్, రాథోడ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ సంపూర్ణం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయిక్రిష్ణ

**ఉద్యమ కెరటం, బెజ్జూర్:** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బంద్ సంపూర్ణమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయిక్రిష్ణ అన్నారు. బుధవారం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ కుమ్రంభీం జిల్లా వ్యాప్తంగా విజయవంతమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల బంద్ చేయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడుస్తున్నా విద్యారంగానికి మంత్రినికి కేటాయించకపోవడం విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. విద్యా రంగంలో సమస్యలు ఎక్కడికక్కడే పేరుకుపోయాయని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్, ప్రిన్సిపల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ. 8600 కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పంచింది విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.





## వితంతు పింఛన్లను మంజూరు చేయాలి

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న వితంతు పింఛన్లను వెంటనే మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని లంబాడిల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 5వేలకు పైగా వితంతువులు పింఛన్ కోసం దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. నాలుగైదేళ్ల నుంచి పింఛన్ కోసం ఎదురు చూసి నిరాశ చెందుతున్నారని అన్నారు. భర్త చనిపోయిన బాధలో కుటుంబ భారం మోయాలేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులకు పలు మార్లు దరఖాస్తులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నిరుపేద కుటుంబాల్లో ఇంటి యజమాని భర్త అకాలమరణం కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుందన్నారు. దీంతో మహిళపై ఆర్థిక భారం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి మహిళలకు వితంతు పింఛన్ ఎంతగానో అండగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో లైవ్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్దిదారుల కళ్లల్లో ఆనందం



**ఉద్యమ కెరటం, గుడిహత్నూర్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేద ప్రజల కళ్లల్లో ఆనందం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ ఆడే శీల రాజేశ్వర్ అన్నారు. బుధవారం పలు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. గుడిహత్నూర్‌లో ఇళ్ల పనులు వేగంగా చేపట్టాలన్నారు. పదేళ్లలో గుడిహత్నూర్ గ్రామానికి ఒక్క డబుల్ బెడ్‌రూం రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా పేదలకు న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ససానే మాధవ్, సమీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ ఆత్రం సుగుణలు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో జాబ్‌మేళా గోడ ప్రతులను ఆవిష్కరించారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో ఈనెల 25న నిర్వహించే మెగా జాబ్ మేళాను ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఉట్నూర్ మండలంలోని పెర్కగూడా జేసీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. 10వ తరగతి, ఇంటర్, పీజీ, బిఇ, బి.టెక్, ఎం.టెక్, బిఎ, బి.ఎస్సి., బి.కం, ఎంబీఏ, ఎంసిఎ, ఎంసీఎస్ , హెూటల్ మేనేజ్మెంట్, ఐటిఐ తదితర కోర్సులను పూర్తిచేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నేతలు, యువజన కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మహిళా సంఘాల వ్యాపారాలకు చేయూత
- మంత్రి గడ్డం వివేకానంద



**ఉద్యమ కెరటం,మంచిర్యాల:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, భూగర్భగనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేటలోని సాయిమిత్ర గార్డెర్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు- 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్యలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అధికార యంత్రాంగం సమన్వయంతో అమలు చేస్తూ ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందేలా



చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదల సొంతింటి కల%వా% నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ప్రతినెల 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడంతో పాటు రూ.500లకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ దాదాపు రూ.1800 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలపై ఒక్కపైసా భారం పడకుండా ఉచిత ప్రయాణం అందిస్తుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దాదాపు రూ.900 కోట్లు లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థలో పొరుగు సేవల పద్ధతిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచేందుకు సింగరేణి సీఎండీతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. చెన్నూర్‌లో 3వేల 882 నూతన రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 8వేల 340 మందిని కార్డులలో భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా శక్తి సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వడ్డీ లేకుండా రుణ సదుపాయాన్ని కల్పించి బ్యాంకు లింకేజీ చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 6వేల మంది మహిళలు రుణం పొంది యూనిట్లను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అనంతరం 161 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.14కోట్ల 80లక్షల రుణ సదుపాయం చెక్కును అందించారు. రూ.6లక్షల 30వేల 487 రుణబీమా చెక్కును ఆరుగురు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఈడీ విద్యుత్ దీపాలను ప్రారంభించిన అరిగెల

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ రూరల్:** మండలంలోని హీరాపూర్ గ్రామంలో బుధవారం ఎంపీ నిధులతో మంజూరైన ఎల్ఈడీ విద్యుత్ దీపాలను బీజేపీ సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హీరాపూర్ గ్రామంలో పర్యటించినప్పుడు గ్రామంలో ఎల్ఈడీ దీపాలు లేక వర్షాకాలంలో రాత్రి సమయంలో చిమ్మచీకటిగా ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఎంపీ గేడం నాగేష్‌తో మాట్లాడి ఎంపీ నిధులతో ఎల్ఈడీ దీపాలు ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే రూ.40లక్షల నిధులతో త్వరలోనే ఆసిఫాబాద్ పట్టణంలో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట బీజేపీ నాయకులు దీపక్‌రావ్, శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల స్వీకరణ

**ఉద్యమ కెరటం,మంచిర్యాల:** 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సిహెచ్ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో వివిధ కోర్సులు చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ విద్యార్థులు నూతన, రెన్యువల్ పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఆన్‌లైన్‌లో ఈ-పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in ద్వారా సెప్టెంబర్ 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ బ్యాంకు ఖాతా వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, ఆయా కళాశాలల యాజమాన్యాలు ఉపకార వేతనాల నమోదు ప్రక్రియ వంద శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల పోస్ట్ మెట్రిక్ హార్డ్ కాపీలను జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## సరిహద్దు గ్రామాలు తెలంగాణ రాష్ట్రానివే

### ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న 14 గ్రామాలు తెలంగాణవేనని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి ఆమె కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతి పత్రం అందజేశారు. సరిహద్దులో ఉన్న 14 గ్రామాలు మన రాష్ట్రానికే చెందినవని పలు ఆధారాలు కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 14 గ్రామాలు తెలంగాణకు సంబంధించిన ఉన్నాయని, అక్కడి ప్రజలు కూడా తెలంగాణలోనే ఉంటామని స్పష్టంగా చెబుతున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం స్పందించాలని ఆమె తెలిపారు. ఈ విషయంపై రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి సరిహద్దు గ్రామాల సమస్య పరిష్కరించాలని కోరారు. ఆమె వెంట మాజీ జెడ్పీటీసీ అబ్దుల్ కలాం, మాజీ ఎంపీపీ మోతిరామ్, గిరిజన నాయకుడు బజ్జి రావు, బోలా పటార్ మాజీ సర్పంచ్ పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.





## పరిహారం చెల్లింపులో జాప్యం

### ఆర్డీఓ కార్యాలయ ఆస్తుల జప్తు చేసిన కోర్టు సిబ్బంది

ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ ఆర్డీఓ కార్యాలయ ఆస్తుల జప్తుకు ఆసిఫాబాద్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి యువరాజ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో బుధవారం కోర్టు సిబ్బంది కార్యాలయంలోని ఆస్తులను జప్తు చేశారు. వివరాల్లోకి వెళితే.. వాంకిడి మండలం బంబారా పరిధిలోని పెవుట గ్రామ శివారులో 2012లో చెరువు నిర్మాణం చేపట్టి కాలువలను నిర్మించారు. చెరువు నిర్మాణంతో 13 మంది రైతులకు సంబంధించిన 70 ఎకరాల భూమిని సేకరించారు. అప్పట్లో ప్రభుత్వం ఎకరానికి 80వేల చొప్పున ఒక్కొక్క రైతుకు నష్టపరిహారంగా చెల్లించింది. దీంతో రైతులు ప్రభుత్వం తమ భూములకు తక్కువ పరిహారం చెల్లించిందని, 2013లో ఆసిఫాబాద్ సివిల్ కోర్టును ఆశ్రయించారు. వాదోపవాదనలు విన్న కోర్టు 2020లో బాధిత రైతులకు రూ.2,24,58,137 చెల్లించాలని సివిల్ కోర్టు తీర్పునిచ్చింది. రైతులకు పరిహారం చెల్లింపు విషయంలో ప్రభుత్వం జాప్యం వహించడంతో ఆర్డీఓ కార్యాలయ ఆస్తులు జప్తు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కోర్టు సిబ్బంది కార్యాలయానికి చేరుకొని ఆర్డీఓ కార్యాలయంలోని సామాగ్రిని జప్తు చేశారు.

## యూరియా పక్కదారి పట్టొద్దు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** రాయితీ యూరియా దుర్వినియోగం కాకుండా టాస్క్ బృందాలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రాయితీ యూరియాను రైతులకు అందిస్తుందని, ఇదే అదనుగా కొందరు నకిలీ యూరియా తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని, దీంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. దీన్ని నివారించేందుకు మండల, డివిజన్, జిల్లాస్థాయి బృందాలను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. మండల స్థాయి బృందంలో తహశీల్దార్, మండల వ్యవసాయ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉంటారని, డివిజన్ స్థాయి బృందంలో రాజస్వ మండల అధికారి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, ఏసీపీ, డీఎస్పీ ఉంటారని, జిల్లా స్థాయి బృందంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా వ్యవసాయ అధికారి, డీసీపీ ఉంటారని తెలిపారు. బృందం సభ్యులు తమ పరిధిలోని అనుమానిత తయారీ కేంద్రాలు, అనధికారిక డీఈఎఫ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీల సమయంలో అనుమానిత యూరియా నిల్వలు లభిస్తే స్వాధీనం చేసుకోవాలని, యూరియా నమూనా సేకరించి వేప నూనెపూత ఉండడంపై ల్యాబ్ పరీక్ష నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బృందం సభ్యులు ప్రతివారం జిల్లా వ్యవసాయ అధికారికి తప్పనిసరిగా నివేదికలు సమర్పించాలని తెలిపారు.



## ఫోటోగ్రాఫర్ల హక్కుల పరిరక్షణకు కృషి

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** జిల్లాలోని ఫోటోగ్రాఫర్ల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామని ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షులు దోడా అశోక్ అన్నారు. నేరడిగొండ ఫోటోగ్రఫీ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సూర్య గార్డెర్స్‌లో ఫోటోగ్రాఫర్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లాకు చెందిన కార్యవర్గ సభ్యులు, నేరడిగొండ మండల అధ్యక్షులు విజయ్, ప్రధన కార్యదర్శి సురేష్, మండల కార్యవర్గ సభ్యులు, ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఫోటోగ్రాఫర్ల సమస్యలు, భవిష్యత్ ప్రణాళికలు, నూతన టెక్నాలజీతో అభ్యాసం, సంఘ సభ్యుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి హక్కులను పరిరక్షించేందుకు జిల్లా సంఘం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



**ఉద్యమ కెరటం, గంభీరావుపేట:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హయాంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని, స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ అన్నారు. బుధవారం స్థానిక గాయత్రి ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల బీజేపీ సీనియర్ నాయకులు గంట అశోక్, గడ్డమీది ప్రసాద్ రెడ్డి, దేవసాని కృష్ణ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా కృషి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చేస్తున్నటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఏ రకంగా మోసం చేసిందో వివరిస్తూ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేస్తున్న వాటిని వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకులు, బూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మంచి భవిష్యత్తు



**ఉద్యమ కెరటం, తాండూర్:** చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు చదువులో రాణించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని యువభారత్ శక్తి ఫౌండేషన్ ఇంచార్జ్ రోషన్ అన్నారు. బుధవారం తాండూర్ మండలం చౌటపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమవంతు సహాయం చేయాలని, వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో దాతల సహాయ సహకారాలతో బ్యాగులు అందించడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సీఎంకు నివాళి




**ఉద్యమ కెరటం, తాండూర్:** కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ సోమవారం తుది శ్వాస విడిచిన నేపథ్యంలో బుధవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలో సీపీఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి డి రాజారాం మాట్లాడుతూ సీపీఐ పార్టీ నుంచి 1964లో సీపీఎం పార్టీగా విడిపోయినప్పుడు సీపీఎం పార్టీని నిర్మాణంలో పెట్టడంలో కీలకపాత్ర పోషించారన్నారు. స్వాతంత్ర సమరయోధులుగా జైలు జీవితాలు అనుభవించారని తెలిపారు. అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా 2006 నుంచి 2011 వరకు బాధ్యత వహించారని పేర్కొన్నారు. కేరళ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడంలో తన చివరి శ్వాసవరకు పనిచేశారని తెలిపారు. వైద్య, విద్యారంగం, మిగిలిన అన్ని రంగాల్లోనూ కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొండు రాజా వెంకట రమణారావు, బొల్లం రాజేశం, రామగిరి వరలక్ష్మి, అక్క పెల్లి కమల, దుర్గం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## డీఎండబ్ల్యుఓ ఎంఏ నదీమ్ అహ్మద్

**ఉద్యమ కెరటం, జైనూర్:** మైనారిటీ రెసిడెన్షియల్‌లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ నదీమ్ అహ్మద్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో గల తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాలను సందర్శించారు. వంటశాల, నిత్యావసర సరుకుల నాణ్యత, బియ్యం నిల్వలు, వండిన ఆహారాన్ని, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వంట సరుకులను క్రమ పద్ధతిలో అమర్చుకొని వంటలు వినియోగించాలని తెలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలని, విద్యార్థినిలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ మల్లేశ్వరి ఉన్నారు.

# బెల్లంపల్లి ఆర్డీడో బదిలీ.. సబ్ కలెక్టర్ నియామకం



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి:** బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ బదిలీపై వెళ్తున్నారు. సబ్ కలెక్టర్‌గా మనోజ్‌పే నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. తన వైకల్యాన్ని అధిగమించి, హైదరాబాదీ ఐఇఎస్ఎస్డి మనోజ్ 2022 సివిల్ సర్వీసెస్ పరీక్షలో 559 ర్యాంక్ సాధించారు. ఈ మార్పులకు సంబంధించి జూలై 23న బుధవారం ప్రకటన వెలబడింది.

# ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు



**ఉద్యమ కెరటం, గంభీరావుపేట:** స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ సైర్ఫీ ఎగ్జిబిషన్ పోటీల్లో ప్రతిభ చాటి పోటీలకు ఎంపికైన దమ్మన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు విద్యార్థులను శాలులతో సన్మానించి ప్రోత్సాహంగా రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ కొత్త కొత్త ఆవిష్కరణలో భాగంగా అడ్వార్ఫ్ వాషింగ్ మిషన్ ఆవిష్కరణ చేసిన మాలోత్ సుప్రియ, ఈరవేణి మధుప్రియ, శ్రీ చైత్రలకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సూచించారు. పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో సైర్ఫీ ఎగ్జిబిషన్లో ఈ కొత్త ఆవిష్కరణను ఈ విద్యార్థులు ప్రదర్శించడం దమ్మన్నపేట పాఠశాలకే కాకుండా గంభీరావుపేట మండలానికి, సిరిసిల్ల జిల్లాకే గర్వకారణం అని తెలిపారు. ప్రతిభకు పేదరికం అడ్డురాదన్నారు. విద్యార్థులు తనకిష్టమైన రంగాన్ని ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, సైర్ఫీ టీచర్ సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎండి హమిద్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి , నాయకులు భూమరాజాం, అజ్మీర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొత్తపల్లిలో వైద్య శిబిరం

**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని కొత్తపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, తాండూర్ ఎంపీఓ అనిల్ కుమార్, కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి మెరుగు లక్ష్మణ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల పరీక్షలు, చికిత్స నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. దగ్గు, దమ్ము ఉన్నవారు, టీబీ పేషెంట్స్, 60 సంవత్సరాలు పైబడిన డయాబెటిక్, షుగర్ పేషెంట్లు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు

## ● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ మేనేజర్ సాయికుమార్, వివిధ సంస్థల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి, నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 316 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా, 45 మంది అభ్యర్థులను వివిధ సంస్థల్లో ఉపాధి కల్పించేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఉద్యమ కెరటం, కెరమెరి:** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కెరమెరి మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల, వంటకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యత, సామాగ్రి గది పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యా అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వంటలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో నాసిరకం సరుకులు, కాలం చెల్లిన సరుకులను వినియోగించకూడదని, ఒకవేళ వినియోగించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వసతిగృహాన్ని ప్రతిరోజు శుభ్రపర్చాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బ్లాంకెట్లు అందించారు. అనంతరం మండల కేంద్రంలోని హక సేవా కేంద్రాన్ని సందర్శించి యూరియా నిల్వలు, స్టాకు రిజిస్టర్‌ను పరిశీలించారు. రైతులకు పంట సాగులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా, ఇతర పిచికారి మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు రైతులకు యూరియా, ఇతర మందుల వినియోగంపై అవసరమైన సూచనలు అందించాలని, నిషేధిత గడ్డి మందుల వాడకాన్ని నియంత్రించాలని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట సిర్పూర్(యు) వ్యవసాయ సంచాలకులు వెంకటి, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, వసతిగృహ సంక్షేమ అధికారి, హక కేంద్రం నిర్వహకులు, రైతులు ఉన్నారు.

# రాయిసెంటర్ వ్యవస్థ బలోపేతానికి కృషి

## మాజీ ఎంపీ సోయం బాపురావు

**ఉద్యమ కెరటం,జైనూర్:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి సాంప్రదాయాల్లో భాగమైన న్యాయ స్థానాలుగా కీలకపాత్ర పోషిస్తున్న రాయిసెంటర్ వ్యవస్థ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తామని మాజీ ఎంపీ సోయం బాపురావు అన్నారు. బుధవారం జైనూర్‌లో విలేకరులతో మాట్లాడారు. రాజ్‌గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా ఈనెల 27న ఆదిలాబాద్ జిల్లాలోని ఎస్టీయూ భవన్‌లో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ ముద్దు బిడ్డ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రానున్నట్లు తెలిపారు. రాజ్‌గోండు సేవా సమితి అధ్యక్షుడిగా టైగర్ కారిడార్ జీఓను నిలుపుదల కోసం కృషి చేయడం జరిగిందని, ఇందుకు ఇంచార్జ్ మంత్రి జూపల్లి కష్ణారావు, సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సహకారం ఎంతో ఉందని గుర్తు చేశారు. జీఓపై ఆదివాసీల ఆందోళన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీఓ నం.49 నిలుపుదలకు ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమన్నారు.



రాజ్‌గోండు సేవా సమితి ద్వారా ఆదివాసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదివాసీ గుడాల అభివృద్ధికి పాటుపడటానికి తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. ప్రమాణస్వీకారం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు మార్కెట్ కమిటీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్ శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ముఖీద్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, నాయకులు మెస్రం అంబాజీ, గోపిచంద్, ఆత్రం జలింషా, మెస్రం భూపతి, డైరెక్టర్లు పంద్ర షేకు, మండాడీ లింగు, కనక గంగారం, తుమ్రం కొటేష్, హైదర్, ప్రకాష్, వసీం, రహీమ్, అబ్బు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా కరపత్రాలు విడుదల

**ఉద్యమ కెరటం,జైనూర్:** ఈనెల 25వ తేదీన ఉట్నూర్ మండల కేంద్రంలోని పెర్కగూడ జేసీఎన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖిత్ కోరారు. బుధవారం జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మేళాకు 50కి పైగా నేషనల్, ఇంటర్నేషనల్ కంపెనీలు వస్తున్నాయని, సుమారు వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించటం జరుగుతుందని అన్నారు. పదో తరగతి నుంచి మొదలుకుని బీటెక్, ఎంబీఏ, తదితర కోర్సులు చదివిన వాళ్లందరు హాజరుకావచ్చని తెలిపారు. ఈ సమావేశంలో సుదర్శన్, పంగిడి మాజీ సర్పంచ్ జాలింశావ్ శేకు, అజులాల, షేక్ రహీమ్, తజు షేక్, వసీమ్, కనక గంగారాం, పెందోర్ ప్రకాష్, ఆత్రం యాదోరావు, అడా షెడ్మారావు, జుగ్నాక శంకర్, గేడం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



